క్లుప్తంగా

అరుదైన ఆవుదేవర ఉత్సవం



కారెంపూడి: ఆవుదేవర ఉత్సవం చాలా అరుదైనదని.. అలాంటి ఉత్సవం నిర్వహిస్తున్న ఘనత మిరియాల గ్రామ ప్రజలకే దక్కిందని వైఎస్సా సీపీ పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యువజన విభాగం ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి ఆవుదేవర ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఆవుదేవరకు కట్టిన విద్యుత్తు ప్రభలను, ఆవుదేవర చరిత్ర తెలిపే నాటక ప్రదర్శనను ప్రారంభించారు. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రైతుల జీవితంలో గోమాతకు విడదీయలేని బంధం ఉందని, గోవులను ప్రేమించి, పూజించే గొప్ప సంస్కృతికి పల్నాడు నిలయమన్నారు. ఆవును దేవరగా కొలుస్తూ ఉత్సవం నిర్వహించడం గొప్ప విశేషమన్నారు. ఆవు దేవరను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించిన వారిని అభినందించారు. ఎంపీపీ మేకల శారద, మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రహ్మణ్యం, గ్రామ సర్పంచ్ బత్తుల ఏడుకొండలు, ఉప సర్పంచ్ దారెడ్డి ప్రభాకర రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డి, ఆరికట్ల లింగారెడ్డి పాల్గొన్నారు.

సమష్టిగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి..



మాచర్ల రూరల్: గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా వైఎస్సార్ సీపీ నాయకులు సమష్టిగా పనిచేయాలని ప్రభుత్వ విప్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం తాళ్లపల్లి గ్రామంలో నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకార సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన సర్పంచ్ యంద్ర గాలయ్యకు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఒప్పందం ప్రకారం సర్పంచ్ బాధ్యతలను అప్పగించిన జూకూరి వెంకట్రామయ్యను అభినందించారు. ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మండ్లి పెద మల్లుస్వామి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మాజీ జెడ్పీటీసీ శేరెడ్డి గోపిరెడ్డి, ఉప సర్పంచ్ పసుపులేటి బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్‌లు పేర్ల అంకయ్య, టి.ఈశ్వరయ్య, దేరంగుల కోటేశ్వరరావు, యల్లాల బ్రహ్మయ్య, శ్రీనివాస నాయక్, పులిగోర్ల పాపయ్య, కార్యదర్శి ఎ.వెంకట్రామయ్య పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేద్దాం



పాలువాయి(రెంటచింతల): రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గ్రామాభివృద్ధే ధ్యేయంగా గ్రామస్తులంతా సమష్టిగా పని చేయాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంతిరెడ్డి నర్శిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాలువాయి గ్రామంలోని కాలనీల్లో ఆయన పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీలో జై భీమ్ అభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం నిర్మాణ పనులను పరిశీలించారు. కాంక్రీట్ పనులను ప్రారంభించారు. కుల నిర్మూలన కోసం విశేషంగా కృషి చేసిన మహనీయుడు అంబేడ్కర్ విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఎర్రెద్దు శ్రీనివాసరెడ్డి, గ్రామపెద్దలు వేముల పిచ్చయ్య, వట్టి రామిరెడ్డి, కమిటీ అధ్యక్షుడు దాసరి బుజ్జి, ప్రధాన కార్యదర్శి భీమవరపు లక్ష్మణ్, కోశాధికారి సేనావత్ బాబూనాయక్, భగవాన్ దాసు, చిన లోకయ్య, మహేష్, పెదకాశి, మనోహర్ పాల్గొన్నారు.

చినగార్లపాడు వాసికి పురోహిత రత్న అవార్డు



కారెంపూడి: మండలంలోని చినగార్లపాడు గ్రామానికి చెందిన కాసులనాటి శివశంకరశర్మకు శుక్రవారం హైదరాబాద్ స్మార్ట్ వేదిక పురోహిత రత్న నంది అవార్డుతో సత్కరించడంపై చినగార్లపాడు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ వరసిద్ధివినాయక దేవస్థానం ప్రధాన అర్చకుడుగా పనిచేస్తున్న తమ గ్రామ వాసి శివశంకరశర్మకు అవార్డు ప్రధానం చేయడం ఆయనకు దక్కిన సరైన గౌరవంగా గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. ఆయన పుట్టిన ఊరు అభివృద్ధి కోసం ఎంతో తపించారని పేర్కొన్నారు. గ్రామంలో రెండు పాఠశాలల అభివృద్ధితో పాటు దేవాలయాల పునరుద్ధరణ అభివృద్ధిలో కల్యాణ మండపం, గోశాల నిర్మాణంలో శివశంకరశర్మ అందించిన చేయూత మరువలేనిదన్నారు. అలాంటి వ్యక్తికి సమున్నత గౌరవం దక్కిందని అన్నపరెడ్డి పుల్లారెడ్డి, వాసురెడ్డి, ఏసీ రెడ్డి, అంచుల వీరాస్వామి, అబ్బరాజు సుబ్బారావు తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్'కు శ్రీకారం



స్టిక్కర్లు, కరపత్రాలను చూపుతున్న మున్సిపల్ చైర్మన్ వెంకట సుబ్బారావు



చినగార్లపాడులో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఎంపీపీ మేకల శ్రీనివాసరెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి, కొంగర సుబ్రమణ్యం

కారెంపూడి: జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాల ప్రత్యేక సమావేశాలు గ్రామ సచివాలయాల్లో శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. ప్రతి గడపకు వెళ్లి మనం చేసిన మంచిని ప్రజలకు చెబుదామని ప్రజల అభిమానం పొందుదామని రాష్ట్ర భవిష్యత్తు కోసం పేదల అభివృద్ధి కోసం మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని వివరిద్దామని ఈ సందర్భంగా ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, మండల సచివాలయాల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డిలు వివిధ గ్రామాల్లో పిలుపునిచ్చారు. మండలంలోని గాదెవారిపల్లె, చినకొదమగుండ్ల, చినగార్లపాడు, కారెంపూడి గ్రామాల్లో సచివాలయాల కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, గృహ సారథులతో పార్టీ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఐక్యమత్యాన్ని చాటుతూ జగనన్నే మా భవిష్యత్ ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యాచరణకు కార్యోన్ముఖులయ్యారు. కార్యాచరణ ప్రణాళికపై నాయకులు వారికి దిశానిర్దేశం చేశారు. ఆ గ్రామాల సర్పంచ్‌లు బైరెడ్డి చినశ్రీనివాసరెడ్డి, యర్రంరెడ్డి వీరారెడ్డి, బద్దూరి బుజ్జిశ్రీనివాసరెడ్డి, రమావతు ప్రమీలాభాయి తేజానాయక్ ఆ గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు. కారెంపూడిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, అంతరగడ్డ ఏసోబు, కొమ్ము చంద్రశేఖర్, చల్లా వీర్లవరప్రసాద్, పాతూరి రామిరెడ్డి, ఆశం విజయభాస్కరరెడ్డి, బొమ్మిన హనుమయ్య, పలిశెట్టి ఆంజనేయులు, బత్తుల బైరాగివర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

గురజాల: ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించి, అవగాహన కల్పించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ పేర్కొన్నారు. అంబాపురం గ్రామంలో మా నమ్మకం నువ్వే.. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రచార స్టిక్కర్లు, కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని స్పష్టం చేశారు. జెడ్పీటీసీ ఆరికట్ల శ్రీనివాసరావు, పాశం హనిమిరెడ్డి, ముత్తన బ్రహ్మానందరెడ్డి, నాగార్జునరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం..

దాచేపల్లి: గామాలపాడు గ్రామంలో సర్పంచ్ జంగా సురేష్ ''జగనన్నే మా భవిష్యత్తు'' ప్రారంభ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా..జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ, ఎంపీపీ కటకం జయశ్రీ, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌బాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్ సత్తార్, వైఎస్సార్ సీపీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభాని, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ చైర్మన్ మునగా పున్నారావు ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అర్హులందరికి పథకాలు చేరాలి

దాచేపల్లి : ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య అన్నారు. నడికుడి వార్డు సచివాలయంలో వార్డు వలంటీర్లు, గృహసారథుల సమావేశం శుక్రవారం జరిగింది. చైర్మన్ సుబ్బమ్మ సాంబయ్య మాట్లాడుతూ అర్హతే ఆధారంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులకు నేరుగా చేరాలని, ప్రభుత్వ లక్షసాధనలో భాగస్వాములు కావాలని కోరారు. మాజీ సర్పంచ్ మందపాటి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ..పథకాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, సమర్థవంతంగా పథకాలు అమలు చేసి ప్రభుత్వంకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సమావేశంలో కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, వైస్ చైర్మన్ కొమెరబత్తిన విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగుబండి గురువులు, వందనపు వెంకట్రామయ్య, కో ఆప్షన్ సభ్యులు వేల్పుల ధర్మదేవ్, సయ్యద్ రఫీ, నాయకులు వెంకటరెడ్డి, కొగంటి శివన్నారాయణ, శ్రీరాములు శివారెడ్డి, సైదా తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా ఉందాం

మాచర్ల రూరల్: కంభంపాడు గ్రామంలో 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రచార కార్యక్రమం జరిగింది. నాయకులు ఆరికట్ల చంద్రారెడ్డి, ఆరికట్ల బాస్కర్‌రెడ్డి, కావూరి రామస్వామి, మల్లారెడ్డి, ఫ్రాంక్లిన్, వీరేంద్ర, రమేష్, మున్నా శేఖర్, కారుమంచి తదితరులు పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించారు.

జనంలోకి తీసుకెళ్లాలి..

పిడుగురాళ్ల: ''జగనన్నే మా భవిష్యత్తు'' కార్యక్రమాన్ని జనంలోకి తీసుకొని వెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో కౌన్సిలర్ అన్నెం పద్మావతి కార్యాలయంలో 24, 26 వార్డు సచివాలయాల గృహసారథులు, వలంటీర్లు, నాయకులతో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా భవిష్యత్తు నువ్వే జగనన్న.. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. వార్డులోని ప్రజలకు గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి గల తేడాను తెలిసే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ నాయకులు కుందుర్తి గురవాచారి, వార్డు కౌన్సిలర్ అన్నెం పద్మావతి, నాయకులు వెన్నా శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల నాగిరెడ్డి, అన్నెం బంగారురెడ్డి, బాషా, రామారావు, ముక్కాల పిచ్చయ్య, భారతి, త్రిమూర్తులు, వడ్డెంగుండ సాంబయ్య, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

జగనన్నకే జనం మద్దతు

ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి



గామాలపాడులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

దాచేపల్లి: సంక్షేమ రథసారథి, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజల మద్దతు ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని గామాలపాడులో గ్రామంలో నా నమ్మకం నీవే జనన్న, మా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. పథకాల ద్వారా జరిగిన లబ్ధి పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్నే మాభవిష్యత్తు పోస్టర్లు అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమంలో ప్రతి ఒక్కరి నోట జగనన్నే మా భవిష్యత్తు అని స్పష్టం చేశారన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన లబ్ధి కన్నా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన లబ్ధి తమకు అండగా, ఆసరాగా ఉందని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తమ జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పాలనల పట్ల ప్రజలు పూర్తి సంతృప్తికరంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ మరోసారి గెలిస్తేనే బాగుటుందనే నమ్మకాన్ని ప్రజలు వెల్లడించారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఇన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందలేదని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తావివ్వకుండా అర్హతే ప్రమాణికంగా ఇన్ని సంక్షేమ పథకాలు అందడంపై ప్రజలు సీఎం జగన్ పట్ల ఉన్న నమ్మకాన్ని విశ్వాసాన్ని తెలిపారన్నారు. 2024 ఎన్నికల్లో తమ మద్దతు జగన్‌కే ఉంటుందని అన్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగా సురేష్, పిడుగురాళ్ల జెడ్పీటీసీ జంగా వెంకట కోటయ్య, ఎంపీటీసీ షేక్ ఆదం సాహెబ్, నాయకులు శేషయ్య, మాణిక్యరావు, అమర్, జంగా సైదులు, సుబ్బారావు, వేదమణి పాల్గొన్నారు.



కారెంపూడిలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సర్పంచ్ తేజానాయక్, పార్టీ నాయకులు



స్టిక్కర్లను ఆవిష్కరించిన మండల కన్వీనర్ గాంధీ, జెడ్పీటీసీ తదితరులు



జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



జగనన్నే మా భవిష్యత్తు ప్లకార్డులు ప్రదర్శిస్తున్న పార్టీ నాయకులు

సర్వమానవాళి రక్షణ కోసం క్రీస్తు శిలువ యాగం

ఘనంగా గుడ్ ఫ్రై డే వేడుకలు

మాచవరం: సర్వమానవాళిని పాపముల నుంచి రక్షించుటకే ఏసుక్రీస్తు శిలువపై ప్రాణత్యాగం చేయడం జరిగిందని పాస్టర్లు వి.గురుప్రసాద్, ఎం.జీవితప్రకాష్, పిలిఫ్‌బాబు, పాస్టర్ డేవిడ్‌లు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలల్లో గుడ్ ఫ్రై డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవ సోదరులు ఉపవాస ప్రార్థనలు చేపట్టారు. స్తుతి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు దైవ సందేశాన్ని తెలియజేశారు. క్రీస్తు మరణం దేవుని చిత్త ప్రకారమేనని ఉపదేశించారు. శిలువపై ఏసుక్రీస్తు పలికిన ఏడు మాటల ప్రాముఖ్యతను వివరించారు. ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో పయనించిన వారికి పరలోకరాజ్యంలో చోటు దొరుకుతుందని తెలియజేశారు. మాచవరం ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యములో నిర్వహించిన శిలువ యాగ ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని పాస్టర్లు , క్రైస్తవ సోదరీ, సోదరులు పాల్గొన్నారు.

ఆయా చర్చిల్లో సిలువ ప్రదర్శన

మాచర్ల: పట్టణంలోని ఆయా చర్చిల్లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని 70 చర్చిల్లో ఆయా చర్చి పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రార్థనలు చేసిన క్రైస్తవులు గుడ్‌ఫ్రైడేను జరుపుకున్నారు. పట్టణంలోని లూథరన్ చర్చిలో పశ్చిమ సినడ్ బిషప్ చాట్ల అంజయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు గుడ్‌ఫ్రైడే సందేశాన్ని అందించారు. తెలుగు బాప్టిస్టు చర్చి సంఘ కాపరి రెవ. డా'' జె. స్వర్ణన్ కుమార్, కౌన్సిలర్ మాచర్ల సుందర రావు, సొసైటీ కాలనీలో గుడ్‌ఫ్రైడే కు ప్రార్థనలు చేస్తున్న ది లెమెన్ ఇవాంజలికల్ చర్చి, కెసిపికి వెళ్ళే రహదారిలోని ఆర్‌సిఎం చర్చిలో ఫాదర్ కొమ్మారెడ్డి రాయపరెడ్డి, 20వ వార్డులోని బేతేలు మందిరంలో జాన్ వెస్లి, సాగర్ రోడ్డులోని ది లెమెన్స్ చర్చి, పెంతుకొస్తు, 23వ వార్డులో పాస్టర్ ఎలీషా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని 16వ వార్డులోని మేడి యాకోబు ఆధ్వర్యంలో ఆయా వార్డులలో వివిధ పాస్టర్ల ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. సెరిన్ కాలనీలో పాస్టర్ వేల్పుల దానియేలు, వినాయకుని గుట్టలో పాస్టర్ వేల్పుల గురవయ్య, 7వ వార్డులోని చర్చిలో పాస్టర్ ప్రవీణ్‌కుమార్, వార్డు కౌన్సిలర్ మందా సంతోష్ ఆధ్వర్యంలో ప్రార్థనా మందిరంలో ప్రార్థనలు చేశారు. క్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలతో పాటు ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచే వేలాది మంది క్రైస్తవులు ఆయా చర్చిలకు తరలి వచ్చి గుడ్‌ఫ్రైడే సందర్భంగా జరిపి ఆయా చర్చిల్లో సిలువ మోస్తూ ప్రదర్శనలు నిర్వహించారు.



సాగర్‌మాత దేవాలయంలో యేసుక్రీస్తు శిలువయాత్ర ప్రదర్శనలో పాత్రధారి సుభాష్‌రెడ్డి

సాగర్‌మాత దేవాలయంలో శిలువయాత్ర ప్రదర్శన

విజయపురిసౌత్: గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకుని సాగర్‌మాత దేవాలయంలో శుక్రవారం ప్రదర్శించిన యేసుక్రీస్తు శిలువయాత్ర ప్రదర్శన పలువురిని కంటతడి పెట్టించింది. లోకంలో అందరి పాపాలను తొలగించేందుకు కల్వరిగిరిలో శిలువను భుజం మీద మోసుకొని ఏసుప్రభువు పడిన కష్టాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ దృశ్యాలను తిలకించిన భక్తుల మనస్సు చలించాయి. ఏసు శిలువ యాత్రలో 14 స్థానాల్లో హేరోదు రాజు పిలాతు ఇచ్చిన మరణతీర్పు, రాజభటులు ఏసుపై శిలువను మోయించడం, కన్నతల్లి మేరిమాత ఎదురుపడటం, వేరోనికమ్మ ఏసు ముఖాన్ని తుడవడం, జెరూసలేం స్త్రీలు ఎదురుపడి విలపించటం, యేసును శిలువకు బంధించి కొరడాలతో కొట్టడం, శిలువ వేసిన యేసును దించడం, సమాధిలో ఉంచే సన్నివేశాలు కంటతడి పెట్టించాయి. ప్రశ్చాత్తాపపడటం, పాప క్షమాపణ పొందడం ఏసు శిలువయాత్రలో చోటు చేసుకున్నాయి. ఏసుక్రీస్తు పాత్రను దుగ్గెంపూడి సుభాష్‌రెడ్డి రక్తి కట్టించారు. అనంతరం దేవాలయంలో ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ దివ్యబలిపూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులనుద్దేశించి ప్రసంగించారు. దీనికి ముందు ఉదయం సాగర్‌మాత ఆలయంలో వేలాది మంది భక్తులు ఉపవాస దీక్షల్లో పాల్గొన్నారు. 40 రోజుల పాటు మాలలు ధరించినసాగర్‌మాత భక్తులు ప్రార్థనలు నిర్వహించి మాలలు విరమించారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు డి ఇన్నారెడ్డి, జెక్కిరెడ్డి చిన్నపరెడ్డి, శౌర్రాజు, కట్టారాజు, శౌరిబాబు, ఎం మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

పాపులను రక్షించుటకై ఏసు శిలువమరణం

రెంటచింతల: యహోవా దేవుని కుమారుడైన ఏసు క్రీస్తు భూలోకంలోని పాపులను రక్షించుటకై శిలువ మరణం పొందారని ఫిరంగిపురం మోర్నింగ్ స్టార్ కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఎం.బాల అన్నారు. స్థానిక కానుకమాత చర్చి ఆవరణలో విచారణ గురువులు రె.ఫాదర్ ఏరువ లూర్దుమర్రెడ్డి నేతృత్వంలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ఆయన పాల్గొని మాట్లాడారు. లోకరక్షకుడైన ఏసుక్రీస్తు చివరి గడియలలో పడిన శ్రమలను (14స్థలాలను) కళ్లకు కట్టినట్లుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడలేని విధంగా ఇక్కడ భక్తులకు ప్రత్యక్షంగా ప్రదర్శించడం అభినంద నీయమన్నారు. ముందుగా ఫాదర్లు విచారణ గురువులు వైఎల్ మర్రెడ్డి పవిత్ర సాంగ్యాలతో ప్రార్థనలు ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రభువైన ఏసుక్రీస్తును ఆరాధించే వేలాది మంది కథోలికులు ఏసుక్రీస్తు శిలువదారుణను తిలకించి క్రీస్తు ముద్దుచేయడంతో ముగించారు. తపస్సుకాల దీక్షలను పూనిన భక్తులు దీక్షలను శనివారం ఉదయం 7 గంటలకు విరమింపచేయడం జరుగుతుందని ఫాదర్ లూర్దుమర్రెడ్డి తెలిపారు. స్థానిక ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చిలో ఫాస్టర్ కటికల ఏసుదానం, తుమ్మకోట ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చిలో తూర్పు మాజీ బిషప్ పాస్టర్ రె.డేగల యోహాన్ శుభ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శుభ శుక్రవారం విశిష్టతను భక్తులకు వివరించారు. మండలంలోని పలు గ్రామాలలో నున్న చర్చిలలో, ప్రార్థనా మందిరాలలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రీస్తు విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సహాయ గురువులు పి.స్లీవారెడ్డి, కన్యాస్త్రీలు, చర్చి పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అణుసరణీయం

దాచేపల్లి : క్రీస్తు రక్తం ప్రతి ఒక్కరి పాపాలను శుభ్రం చేస్తుందని పాస్టర్ రెవె. కాటుపల్లి డేవిడ్‌రాజు అన్నారు. మండల వ్యాప్తంగా చర్చిల్లో గుడ్‌ఫ్రైడే ఆరాధనలు జరిగాయి. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడుమాటల గురించి ధ్యానం చేశారు. దాచేపల్లి దక్షిణగడ్డ లూథరన్ చర్చి విశ్వాసులు సిలువ యాగం ప్రదర్శించారు. క్రీస్తు వేషధారి సిలువమ్రానును లాగుతు పురవీధుల్లో తిరుగుతుండగా విశ్వాసులు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ డేవిడ్ రాజు మాట్లాడుతూ సర్వమానవళిని పాపముల నుంచి విముక్తి చేసేందుకు ఏసుక్రీస్తు మానవుడిగా ఈ లోకంలో జన్మించారని, కల్వరి సిలువలో క్రీస్తుకార్చిన రక్తం ద్వారా ప్రతి ఒక్కరు శుద్ధికిరించబడితే పరలోక రాజ్యంలో చేరతారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పాస్టర్లు యామర్తి సురేష్, కొమ్ము మేరి తదితరులు పాల్గొన్నారు.

క్షమాగుణం, కరుణకు ప్రతీక క్రీస్తు సిలువ మరణం

గురజాల: క్షమాగుణం, సహనం, ప్రేమ, కరుణకు మార్గం క్రీస్తు సిలువ మరణమని గుడ్ ఫ్రైడే ప్రార్థనల్లో పలువురు పాస్టర్లు భక్తులకు వాక్యోపదేశం చేశారు. శుక్రవారం వారు దైవ సందేశం ఇస్తూ.. ఏసు ప్రభు మార్గం మానవత్వమే గాని మతం కాదన్నారు. గుడ్ న్యూస్ ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన చర్చి సభ్యులు క్రీస్తు సిలువ మరణం గురించి ప్రజలకు వివరిస్తూ.. గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

కారెంపూడి: మండలంలోని కారెంపూడి, ఒప్పిచర్ల లూథరన్ చర్చిలతో పాటు అన్ని చర్చిల్లో శుక్రవారం సాయంత్రం గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. తన మరణం ద్వారా క్రీస్తు పలికిన ఏడు మాటలు సర్వమానవాళికి సువార్తలుగా నిలిచిపోయాయని పాస్టర్లు విశ్వాసులకు వివరించారు. మండలంలోని 33 చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో వేలాదిగా సంఘస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిల నిర్వాహకులు అల్పాహారం పంపిణీ చేశారు.

ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

దుర్గి: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చర్చిల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే ఘనంగా నిర్వహించారు. ఉదయం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ముటుకూరు ఎఈఎల్‌సి చర్చిలో జరిగిన కార్యక్రమంలో రెవ. పేరుపోగు ఏసురత్నం దైవజనులనుద్దేశించి మాట్లాడుతూ ఏసుక్రీస్తు అత్యంత మానవాళి పాపాల కోసం శిలువ పై మరణించిన రోజును క్రైస్తవులంతా గుడ్‌ఫ్రైడే జరుపుకుంటారన్నారు. ప్రతి మనిషి శరీరంలో మూడు భాగాలుంటాయని 1. శరీరం, 2. ఆత్మ, 3 ప్రాణం , ప్రతి మనిషి చనిపోకతప్పదని, మన ఆత్మ దేవుని వద్దకు వెళ్ళేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో చర్చి డెలిగేట్ మాచర్ల పెద అచ్చయ్య, సామేలు, పులిమెల వెంకయ్య, సంఘ పెద్దలు కుక్కమూడి ప్రసాద్, చిన్నయ్య, మాచర్ల దానయ్య, దేవదానం, ఇస్రాయేలు, అన్నారావు, ప్రభుదాసు, ఏలీయా, యాకోబు, మరియదాసు పలువురు మహిళలు పాల్గొన్నారు.



ఏసుక్రీస్తును శిలువపై కొట్టబడుతున్న దృశ్యం



దాచేపల్లిలో సిలువ యాగం చేస్తున్న క్రైస్తవులు



క్రీస్తు సిలువ మరణంపై విశ్వాసుల ప్రదర్శన